తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం | పేజీలు : 08
23 జూలై 2024



# వైభవంగా మహంకాళి బోనాలు

## భవిష్యవాణి వినిపించిన మాతంగి

### విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడి

**హైదరాబాద్,జూలై 22 (జనం సాక్షి) :**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి సిఎం రేవంత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించాలి. అలాగే సిఎస్ శాంతికుమారి బోనం సమర్పించారు. ఇకపోతే సోమవారం తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చారు. బోనం, వడి బియ్యం, చీర సారెలతో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. బోనాల సందర్భంగా రంగం భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. రెండోరోజు సోవారం తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. 'నాకు సంతోషంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అందిస్తున్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా. ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతా. ప్రజలను చల్లగా కాపాడుకుంటా. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా. నా రూపాన్ని పెట్టండి. నారూపాన్ని తప్పకుండా పెట్టించుకుంటా, నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలందరూ చల్లని సాగపడుతున్నారు.. అంటూ స్వర్ణలత భవిష్యవాణిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా, రంగం నేపథ్యంలో మహంకాళి అమ్మవారి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అంతకుముందు అంబారీ ఊరేగింపు అందరినీ ఆకట్టుకున్నది. సాయంత్రం 7 గంటలకు ఫలహారం బండ్ల ఊరేగింపుతో బోనాల జాతర ముగియనుంది.

# దోర్నాలపల్లి చెరువుకు దారేది?

- కబ్జాకు గురైన నక్షబాట
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, గ్రామస్తులు



**దోమ జులై 22(జనం సాక్షి) :**

రైతులు వ్యవసాయం చేసుకునేందుకు నీటి కొరత లేకుండా భూగర్భజలాలు కాపాడుకునేందుకు ఏర్పాటు చేసినటువంటి చెరువులకు నక్ష బాటలు కబ్జాకు గురి కావడంతో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది.మండల పరిధిలోని దోర్నాలపల్లి గ్రామంలోని పోతిరెడ్డి చెరువుకు, రైతుల పొలాలకు వెళ్లే తాతల కాలం నాటి నక్షబాటను హైదరాబాద్ కు చెందిన వ్యక్తి చుట్టుపక్కల భూమిని మిగితా 2లో



# ఆదిత్య స్కూల్లో బెదిరించి...

## డబ్బు డిమాండ్ చేసిన ముఠా అరెస్ట్

- పోలీసుల అదుపులో 5 మంది నిందితులు
- 8 మందిని గాలిస్తున్న పోలీసులు

**రాజేంద్రనగర్, జూలై 22 (జనం సాక్షి) :**

తెలంగాణ లీగల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతి నిధులముంటూ ఈనెల 18వ తేదీన కాటేదాన్ ఆదిత్య టాలెంట్ స్కూల్లో ఉపాధ్యాయుడు నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేసిన బ్లాక్ మెయిల్ ముఠా సభ్యులను మైలార్దేవ్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థి సంఘం పేరిట మామూలు వసూలు చేసే ప్రయత్నంలో స్కూలు యాజమాన్యం తమకు లంచం మిగితా 2లో

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశానుసారం రోడ్డు ప్రారంభం

- భూ యజమానితో మాట్లాడి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి
- కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి

2

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్



2

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశానుసారం రోడ్డు ప్రారంభం





**తాండూరు జులై 22(జనంసాక్షి) :** ఎమ్మెల్యే మనో రెడ్డి ఆదేశానుసారం రోడ్డు పునః ప్రారంభించా మని కౌన్సిలర్ నిరజబాల్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ విక్రం సింహరెడ్డి వేల్లడించారు. సోమవారం తాండూరు పట్టణం ఆదర్శనగర్ పాతకుంటలో గత నాలుగు రోజులుగా భూ యజమాని తన ప్లాట్ నుంచి వెలుతున్న రోడ్డు పై మద్యలో తవ్వకాలు చేసి రాకపోకలకు ఆంతరాయం ఏర్పడింది. దీంతో కౌన్సిలర్ నిరజబాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహరెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. ఆదర్శనగర్ ప్రజలకు ఇబ్బందులు ఎదురవు తాయని ఈ విషయాన్ని ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ విక్రం సింహ రెడ్డి మాట్లాడుతూ భూ యాజమాన్యంతో మాట్లాడి ప్రజల ఇబ్బందులను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకేళ్లి పరిష్కరిస్తామన్నారు.

ఈ నెల 28న ఆదర్శనగర్ నగర్ పాతుకుంటలో కొలువు దీరీన కట్ట మైసమ్మ ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. తవ్విన రోడ్డులో జెసిబి సహాయంతో మట్టిని వేసి సరి చేసినట్టు తెలిపారు.త్వరలోనే రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బంటు వేణు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్



కొడంగల్ జూలై 22(జనం సాక్షి):కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పెట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ సోమవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను మరియు పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది రోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు మరియు సాధారణ వార్డ్, డెలివరీ వార్డ్ లను పరిశీలించారు. డెలివరీ వార్డులో ఉండే అత్యవసర మందుల గురించి తనిఖీ చేశారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం క్రింద బొంరాస్ పెట్ పిహెచ్ సీలో పైలట్ ప్రాజెక్టుగా నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలలో ఉండే పుట్టుకతో వచ్చే లోపాలు, వంశపారంపర్యంగా వచ్చే లోపాలు, పెరుగుదల లోపాలను గుర్తించడం కోసం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు మంగళ వారం ఒక రోజు బొంరాస్ పెట్ రైతు వేదికలో రోజు శిక్షణ ఇవ్వబడుతుందనీ తెలిపారు.శిక్షణా కార్యక్రమము ఏర్పాట్లను బొంరాస్ పెట్ లో గల రైతు వేదికలో డిఎంహెచ్ఓ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, పిహెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, డెమో శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఎంపీడీవో,ఎంపీఓ బదిలీ ఘనంగా సన్మానం

**బషీరాబాద్:** మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో జే.రాఘవులు,ఎంపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శిలు బదిలీ అయినవారికి ఘనంగా సన్మానం నిర్వహించా రు. ఈ సందర్భంలో తహశీల్దార్ వై.వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కలిసి పని చేస్తూ ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా తోటి ఉద్యోగులను గౌరవిస్తూ విధులలో ఆటంకాలు కలవకుండా ప్రతి ఒక్కరికి సహకరించినందుకు వారందరూ కృతజ్ఞతలు తెలిపారు.బదిలీపై వెళుతున్న వారి సేవలు ఎప్పటికీ మరిచిపోలే మంటూ బాధతో వీడ్కోలు పలికారు.బదిలీపై వెళ్తున్న వారికి ఘనం గా శాలువా పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పద్మారావు,ఏపీఓ శారద, జూనియర్ అసిస్టెంట్ షేరాన్,సూపరిడెంట్ విజయలక్ష్మి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలోనే చిన్నారులకు మెరుగైన విద్య

### మహిళలకు గోరింటాకుపై అవగాహన.

### 20వవార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్.



**తాండూరు, జులై 22 (జనంసాక్షి) :** అంగన్వాడి కేంద్రంలోనే చిన్నారులకు మెరుగైన విద్య లభిస్తుందని 20వ వార్డు కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణంలో ని గాంధీనగర్ 20వ వార్డు అంగన్వాడి నూతన భవనంలో విద్యార్థులకు అక్షరాభ్యాసంతో కార్య క్రమాన్ని ప్రారంభించారు.అదేవిధంగా ఆషాడ మాస సందర్భంగా పిల్లలకు మరియు తల్లులకు గోరింటాకు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కౌన్సిలర్ సంగీత అజయ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలోనే విద్యార్థులకు వారు తల్లిదండ్రులకు మెరుగని వాతావరం లభిస్తుందని తెలిపారు. చిన్నారుల జీవితం అంగన్వాడితోనే ప్రారంభమవుతుందని తల్లిదం డ్రులు తప్పనిసరిగా అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అక్కడ నుంచే అక్షరాభ్యాసం పిల్లలకు మొదలు పెట్టాలని సూచించారు. అదేవిధంగా ఆషాడమాస లో గోరింటాకు మనం ఎన్ని రోజులు వేడిమితో ఉన్నందున ఈ ఆషాడ మాసంలో గోరింటాకు చేతులకు పెట్టుకొని శుభ సూచకమన్నారు. శాస్త్రీయంగా కూడా కూడా మన ఆరోగ్యానికి మేలు జరుగుతుంద న్నారు. మన సాంప్రదాయం కూడా గోరింటాకు ప్రాముఖ్యతను కలిగిందని వివరించారు.వీటిని మన ముందు తరాలకు అలవాటు చేయాలని మన సాంప్రదాయాన్ని మనం కాపాడుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాదా ,ఆయమ్మ, అనిత, గాంధీ నగర్ మహిళలు పాల్గొన్నారు.

# ఆదిత్య స్కూల్లో బెదిరించి...

ఇస్తుందంటూ వారి సోషల్ మీడియాలో ఫోకస్ చేసుకోవడం కోస మెరుపు. ఆ వివరాలు ఇన్స్పెక్టర్ నరేందర్ తెలిపిన కథనం ప్రకారం కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హై స్కూల్ కు ఈ నెల 18వ తేదీన కొంతమంది విద్యార్థి సంఘం నాయకులం అంటూ వచ్చి నానా హంగామా సృష్టించారు. స్కూలు యాజమాన్యాన్ని బుక్స్ అమ్ముతున్నారు, ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారు, మీ టర్నోవర్ ఇంత ఉంటుంది అంటూ 3 లక్షలు డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం తరపున పలువురు పాఠశాలల కరస్పాండెంట్లు హుటాహుటిన వారిని చూసి నిందితులు పారిపోయారు. పాఠశాల యాజమాన్యంతో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు అదే రోజు మైలార్దేవ్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ సత్యకుమార్ వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టి బెదిరింపులకు గురి చేసి డబ్బు డిమాండ్ చేసిన 13 మందిలో ఐదు మందిని సోమవారం గుర్తించి అరెస్టు చేశారు. మిగతా వారికోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో తెలంగాణ లీగల్ స్టూడెంట్ అసోసియేషన్ చైర్మన్ కార్తీక్ అలియాస్ బాలకోటీ, సందీప్, లక్ష్మీకాంత్ చారి, ప్రవీణ్ యాదవ్, ప్రణయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# దోర్నాలపల్లి చెరువుకు దారేది?

కొనుగోలు చేసి నక్షబాటను ఆక్రమించాడు.దీంతో చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు చెరువుకు వెళ్లే నక్షబాటను విడిపించి తమకు న్యాయం చేయాలని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.మేము పుట్టకముందు నుంచి ఈ బాట ఉండేదని, ఇటీవల కొంతమంది కొనుగోలు చేసి ఆ బాటకు అడ్డంగా గేటుని ఏర్పాటు చేసి, పొలం చుట్టూ కడ్డీలు పాతి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని రైతులు తహసిల్దార్ ముందు మొరపెట్టుకున్నారు.దోర్నాల్ పల్లి గ్రామ శివారులోని 45 సర్వే నెంబర్ లో హైదరాబాద్ కు చెందిన వ్యక్తి పొలం కొనుగోలు చేసి నక్ష బాటను తన పొలంలోకి ఆక్రమించి ప్రహరీ ఏర్పరచుకొని పెద్ద గేటు పెట్టి పోతిరెడ్డి చెరువుకు, చుట్టుపక్కల పొలాల రైతులను పోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు వెళ్లే నక్ష బాట కబ్జాకు గురి కావడంతో చెరువు కింద వ్యవసాయం చేసే రైతులు జీవనాధారం కోల్పోతున్నారు.కనీసం మూగజీవాలకు చెరువులో నీరు త్రాపడానికి కూడా దారి లేకుండా పోయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసిల్దార్ పురుషోత్తం వెంటనే స్పందించి సర్వేయర్ తో సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి , శ్రీనివాస్,రామ్ రెడ్డి , నాగేందర్ రెడ్డి, చంద్ర నాయక్ ,సురేష్ గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పింక్ సర్కిల్ ఫౌండేషన్ వార్షికోత్సవ వేడుకలు



**మల్కాజిగిరి,జూలై 22(జనంసాక్షి) :** సైనిక్ పురి లోని ఏంకే రావు మెమోరియల్ హాల్ లో ఆదివారం పింక్ సర్కిల్ ఫౌండేషన్ వారు ఎంపవర్ హర్ మహిళా మేలా నిర్వహించారు.యాభై మంది స్వయం ఉపాధి మహిళా వ్యాపార వేత్తలు తమ ఉత్పత్తులను స్టాల్ల ద్వారా ప్రదర్శించారు.భారీ సంఖ్య లో సందర్శకులు చీరలు, నగలు, తిను బండారాలను కొనుగోలు చేసారు. పింక్ సర్కిల్ ఫౌండేషన్ వారు తమ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా ఇరవై ఒక్క మంది పేద విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేద విద్యార్థినులకు ఆర్థిక సహాయం అందజేస్తామని, దాతల సహాయం వారికి ఎల్లప్పుడూ ఉండాలని సంస్థ సభ్యులు పేర్కొన్నారు.

# ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చేస్తాం

## పిఎసిఎస్ చైర్మెన్ దవణాకర గౌడ్.



**శంషాబాద్, జూలై 22 (జనంసాక్షి):** శంషాబాద్ మండల పరిధిలోని వ్యవసాయ సహకార సంఘం చిన్న గోల్కొండ రైతులు తమకు రైతు రుణమాఫీ జరగలేదంటూ 293 మంది రైతులకు గాను 131 రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది. మిగతా 162 మంది రైతులకు ఇంతవరకు రుణమాఫీ జరిగినట్టు సమాచారం రాలేదంటూ సహకార సంఘం చైర్మెన్ దవణాకర్ గౌడ్ కు రైతులు వినతి పత్రం సమర్పించారు. వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దవణాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా చూస్తామంటూ రైతులు అధైర్య పొడొద్దంటూ రైతులకు భరోసా కల్పించారు. 293 మంది రైతులకు కోటి పైచిలుకు ఉన్న రుణాలకు గాను సుమారు 50 లక్షల పైచిలుకు మాత్రమే సొసైటీ బ్యాంకులో ప్రభుత్వం జీమజేశాయన్నారు. ఇంకా సుమారు 70 లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు. మిగతా రైతులకు కూడా రైతు రుణమాఫీ తప్పకుండా జరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు. రైతులు అధైర్య పడొద్దు అన్నారు.

# రౌడీయిజం చేస్తూ భూకబ్జాలకు పాల్పడితే సహించం

## రాజేంద్రనగర్ డిసిపి సి. శ్రీనివాస్

**రాజేంద్రనగర్, జూలై 22(జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రౌడీయిజం చేస్తూ భూ కబ్జాదారుల పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన ప్రకారం ఈనెల 10వ న ఓ భూ వివాదంలో నెక్నాంపూర్ కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్ తో పాటు అతని స్నేహితుడు ప్రవీణ్ లను కిడ్నాప్ చేసి శంషాబాద్ ఫార్మ్ హౌస్ లో నిర్బంధించిన విషయం తెలిసిందే, దీంతో రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆదేశాలతో శంషాబాద్‌లో అక్రమంగా ఫాంహౌస్ నిర్మాణం చేపట్టి



అసాంఘిక కార్యకలాపాలతో కిడ్నాప్ లకు అడ్డగా మలుచుకున్నారని శంషాబాద్ మున్సిపాలిటీ ప్రకారం అక్రమ నిర్మాణంగా తేలడంతో కూల్చి వేశామన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో పరమేశ్వరుని పల్లకి సేవ



**తాండూరు (జనంసాక్షి)** పౌర్ణమి అనంతరం మోదటి సోమవారాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణం అంతప్పబావి శివాలయంలో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం ఆలయంలో కొలువుదీరిన పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో పల్లకి సేవ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగిస్తు భక్తి శ్రద్ధలతో పరమేశ్వరుని కొలుస్తు ముందుకు సాగారు.పల్లకి సేవలో భజనలు, సంకీర్తనలు ఆలపించారు..పల్లకి సేవా సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరివచ్చారు.పరమేశ్వరుని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రో చ్చరణాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పట్టణ భక్తులు ఆలయ అర్చకులు ఉన్నారు.

# ముదిరారాజ్‌లను బీసీ ఏ గ్రూప్‌లో ప్రభుత్వం మార్చాలి

## రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బైరమోనీ మల్లేష్ ముదిరాజ్



**మొయినాబాద్ జులై 22 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ కులాలను బీసీ–డి గ్రూప్ నుంచి బీసీ–ఏ గ్రూప్కు మార్చాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బైరమోనీ మల్లేష్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు బాకారం నారాయణపురం మహేందరముదిరాజ్లు పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని ముదిరాజ్ సంఘం సభ్యులు అందరూ ఏకమైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ముదిరాజ్ సంఘం తరపున ముదిరాజ్లను బీసీ–డి నుంచి బీసీ–ఏలోకి మార్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ముదిరాజ్ సంఘాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేపట్టి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వంతో ముదిరాజ్ స్థితిగతులపై అధ్యాయనం చేయించి జీవో 15 ద్వారా ముదిరాజ్ ను బీసీ డి నుంచి బీసీ ఏ గ్రూప్కు మారుస్తు జీవో జారీ చేయడం జరిగిందన్నారు. కొంత మంది ఇతర కులస్తులు మాకు ఇబ్బంది కలుగుతుందని కోర్టులో కేసులు వేయడం ద్వారా సుప్రీంకోర్టులో ఎస్ఎస్వీ నెంబర్ 115083/2010 నాటి కాసాని జ్ఞానేశ్వర్ పిటిషన్ వేస్తే 11-10-2022 ఆధారంగా వెనుకబడి కమీషన్ తెలంగాణ ప్రభుత్వంచే ముదిరాజ్ కు సరైన న్యాయం జరగాల్సిందిగా వేడుకున్నారు. ఈ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ముఖ్యమంత్రి ద్వారా ముదిరాజ్లకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి కుక్కల కృష్ణముదిరాజ్, కందూకురు మండల అధ్యక్షులు అంజయ్యముదిరాజ్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు తలారి భిక్షపతిముదిరాజ్, కావాలి రమేష్, బుర్రకాయల వెంకటేష్, సురేందర్ ముదిరాజ్, బాబురావు, మాజీ సర్పంచ్లు శ్రీహరిముదిరాజ్, ఢిల్లీ గణేష్, జంగయ్య, సతీష్చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఫాంహౌస్‌ను కూల్చేసిన అధికారులు



**శంషాబాద్, జూలై 22 (జనంసాక్షి)** ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్ ను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసిన ఫామ్ హౌస్ ను సోమవారం శంషాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఎమ్మార్పీఎస్ నాయకున్ని కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసిన ఫామ్ హౌజ్ ను శంషాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఘటన శంషాబాద్‌లో సోమవారం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు నరేందర్‌ను రియల్ ఎస్టేట్ వ్యాపారంలో గొడవల కారణంగా కిడ్నాప్ చేసి శంషాబాద్ దర్మగిరి సమీపంలోని ఒక ఫామ్ హౌస్‌లో బంధించి అందులోఉన్నా కుక్కలను ఆయన పైన వదిలి భయ బ్రాంతులకు గురిచేస్తూ చిత్రహింసలు పెట్టారు. ఈ విషయంపై పోలీస్ కేసు నమోదు కావడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు కేసును చేదించి నరేందర్‌ను బందీ నుంచి విముక్తిని చేశారు. ఆ ఫామ్ హౌజ్ ఎవరిదనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ఫాంహౌజ్ నిర్మాణానికి సంబంధించిన అనుమతులు లేకపోవడంతో ఆ నిర్మాణం 111 జీఓలో అక్రమ నిర్మాణము అని తేలడంతో మున్సిపల్ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా ఫామ్ హౌస్‌ను జెసిబిలతో నేలమట్టం చేశారు .

## అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక రాజ్ సమీక్ష

**కొడంగల్ జూలై 22(జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక రాజ్ సోమవారం కడ కార్యాలయంలో వికారాబాద్, నారాయణపేట జిల్లా కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్‌లతో సమీక్షించారు. నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వికారాబాద్,నారాయణపేట్ అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ నరుల, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డిలు సమీక్షలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య మంత్రి కార్యదర్శికి పూల బొకే తో స్వాగతించారు.

# ప్రజావాణిలో ఆరు ఫిర్యాదులు




**తాండూరు జూలై 22 (జనంసాక్షి) :** ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆరు ఫిర్యాదులు వచ్చాయని ఆర్డిఓ యం. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఏం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన రెండు, ఇరిగేషన్ కు సంబంధించిన ఒకటి, డిపిఓ కు సంబంధించిన ఒకటి, మైన్స్ కు సంబంధించిన ఒకటి, ఎలక్ట్రిసిటీ సంబంధించిన ఒకటి మొత్తం ఆరు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి



**మొయినాబాద్ (జనంసాక్షి) :** భవన నిర్మాణ కార్మికుల కు పెన్షన్స్ సౌకర్యం కల్పించి తంబు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 26న చేపట్టబోయే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. సోమవారం నాడు అజీజ్ నగర్ మొయినాబాదులలో భవన నిర్మాణ కార్మికుల సభలు జరిగాయి ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ తంబు విధానం వల్ల కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు తక్షణమే తంబు విధానాన్ని రద్దు చేయాలని వయోపరిమితి చెందిన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల శ్రమతో సెస్ ద్వారా వేలకోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేబర్ అడ్డా అలా దగ్గర షెడ్డు నిర్మాణం చేసి మంచినీళ్లు వసతి మధ్యాహ్నం భోజన వసతి కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు అని వారందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని లేబర్ అధికారులను సూచించారు కార్మికులకు అన్యాయం జరిగితే ఏఐటియుసి సంఘం చూస్తూ ఊరుకోదని పోరాటాల ద్వారా సమస్యను పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటియుసి నాయకుడు ప్రభాకర్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

# తంగడపల్లి టు శంకర్‌పల్లి బస్సు సర్వీసు పునరుద్ధరణ

**చేవెళ్ల, జూలై 22 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలో తంగడపల్లి గ్రామ ప్రజల మేరకు తంగడపల్లి నుండి మడికట్టు, సంకేపల్లి, అంతప్పగూడెం గ్రామాల మీదుగా శంకర్పల్లి వెళ్లే ప్రయాణకుల కోసం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఫామిన భీమ్ భరత్ వివిధ గ్రామాల విద్యార్థులు పడే ఇబ్బందులును వికారాబాద్ డిపో ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆర్టిసి అధికారులు స్పందించి శంకర్పల్లి మండలం అంతప్ప గూడ మీద చేవెళ్ల మండల పరిధిలోని తంగేడుపల్లి, మడికట్టు, గ్రామాల మీదుగా పర్వేద గ్రామాలను కలుపుతూ అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ మేరకు సోమవారం చేవెళ్ల శంకర్పల్లి చేవెళ్ల మండలాల మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సులు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ భీమ్ భరత్ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల గ్రామస్తులతో కలిసి జండా ఊపి బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామస్తులను ఆటోలను ఆశ్రయించకుండా బస్సులోనే ప్రయాణించాలన్నారు. ఆర్టీసీ బస్సులు లో ప్రయాణం సురక్షితమని తెలిపారు. ఆయా గ్రామాల విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సౌకర్యం కల్పించిందన్నారు. గ్రామస్తులు విద్యార్థులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్



చైర్మన్ దేవర వెంకటరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాములు గౌడ్, అరుణ్ కుమార్, కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, పెంటయ్య గౌడ్, సురేందర్ గౌడ్, సంజీవరెడ్డి, శ్రీధర్, నసీరుద్దీన్, సుభాన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇంవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

## ఆగస్టు 3న చివరి తేదీ : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 22 (జనం సాక్షి)** : స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తోందని ,వినూత్న ఆవిష్కరణ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 3,2024, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ ఏర్పాటు చేసిందని, గృహిణి నుండి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలు నందు ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు .వినూత్న ఆవిష్కరణలు దరఖాస్థు చేసుకోవడానికి చివరి తేదీ 3 ఆగస్టు 2024 అన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలనే



ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిందని,గృహిణి నుండి పాఠశాలలు, కళా శాలలు స్థాయి విద్యార్థులు , విద్యావేతలు , వ్యవసాయదారులు ఇలా ఎవ్వరైన ఇందులో పాల్గొనవచ్చుని అయన తెలిపారు.

**దరఖాస్తు చేసుకొనే విధానం :** పేరు , వయస్సు , ఫోటో , వృత్తి , చిరునామా , మండలం , జిల్లా . ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలలో రాసి పంపండి. ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు. ఆవిష్కరణ వీడియో 2 నిమిషాలు. పైన చెప్పిన వివరాలు అన్నియు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543 కు ఆగష్టు 3వ తేదీ 2024. లోపు పంపించాలని తెలిపారు.

ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్,ట్రైని కలెక్టర్ ఉమా హారతి ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,ఇన్నోవేషన్ మిత్ర వినీత్ సిధార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ నరేష్ రాజును ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానం



**కొడంగల్ జూలై 22(జనం సాక్షి) :** కొడంగల్ పట్టణ కేంద్రంలోని నవీన ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపల్ డివి నరేష్ రాజ్ ఆదివారం రోజు గురుపూజోత్సవం సందర్భంగా ఆన్‌లైన్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు మరియు విశ్వరత్న అవార్డు సంపాదించినందుకుగాను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల బృందం ,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ముందుగా గురుపూజోత్సవం నిర్వహించి నవీన్ ఆదర్శ స్కూల్ ప్రిన్సిపల్ నరేష్ రాజును ఘనంగా శాలువాతో పూలమాలతో మెమొంటోతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ కరస్పాండెంట్ డి లక్ష్మి, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం జనార్ధన్, నాగేంద్రమ్మ ,శకుంతల, మహేందర్ ,సంగీత, మేరాజ్ ,సన్న , ఫాతిమా, నాజియా, అరుణ జ్యోతి ,అరుణ ,ప్రభాకర్, అత్తిక్, సంతోష్. విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగులపల్లి యుపిఎస్. పాఠశాలల్లో శిక్షా సప్తాహ్



**పెద్దేముల్, జులై 22 (జనంసాక్షి)** విద్యార్థులకు చదువుతో పాటు అన్ని అంశాలపై విజ్ఞానం అందించడంతో పాటు సామాజిక బాధ్యతను పెంచే, విధంగా విద్యాశాఖ నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా సోమవారం పెద్దేముల్ మండలం నాగులపల్లి యుపిఎస్ పాఠశాలలో,ప్రధానోపాధ్యాడు వెంకట్ రెడ్డి.ఆధ్వర్యంలో మొదటి రోజు,టిఎల్ఎం.డే నిర్వహించారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 'శిక్షా సప్తాహ్' పేరుతో ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు ఏడు రోజుల పాటు పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల ఆటలు ఆడించడంతో పాటు, విజ్ఞానాన్ని పెంచేలా కార్యక్రమాలు చేస్తామన్నారు, దాంట్లో భాగంగా మొదటిరోజు నీటి సంరక్షణ,పొదుపుపై అవగాహన కల్పించామన్నారు, విద్యార్థులు టిఎల్ఎం తయారుచేసుకుని విద్యారులతో ప్రదర్శించడం,వారికి వాటి గురించి వివరించమాన్నారు. అన్ని తరగతుల వారిగా సబ్జెక్టుల వారిగా పాఠ్యాంశాలకు అనుగుణంగా టిఎల్ఎం,లను ప్రదర్శించమన్నారు.

# రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే

## మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బి బుచ్చిరెడ్డి



**మోమిన్ పేట జూలై 22 (జనం సాక్షి) :** రైతుల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రమేనని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి పేర్కొన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల్లో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షలు నియోజకవర్గానికి 7 వేల ఇండ్ల నిర్మాణం తోపాటు రెండు లక్షల రూపాయల రైతు రుణాలు మాఫీ చేయడం రైతుల పక్షపాతిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ సూచన మేరకు వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తారని ఆయన అన్నారు రుణ మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు రప్పించి అభివృద్ధి పరుస్తున్నారన్నారు. అంకెల అంకెలుగా రోడ్లు భవనాలు పారిశ్రామిక వాడ తదితర ప్రణాళికలు తయారు చేసి వికారాబాద్ జిల్లాలో అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్ రెడ్డి కి జిల్లా ప్రజలు రుణపడి ఉంటారని ఆయన అన్నారు

# కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయండి

## భాజపా జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్



**తాండూరు జులై 22(జనంసాక్షి) :** ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా నే పేదల పాలిట శాపమైందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ పేర్కొన్నారు. సోమవారం ఓ ప్రకటనద్వారా తెలిపారు. గత 9సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయకుండా గృహ జ్యోతికి గ్యాస్ సబ్సిడీ మరియు మహాలక్ష్మి పథకం కొర్రీలు పెడుతూ రేషన్ కార్డ్ లే ప్రామాణికం అంటూ పేదల రక్తం తాగుతుందని విమర్శించారు.కేంద్రం నుండి వచ్చే పేదల బియ్యం ఇతరత్రా సరుకులను అడ్డుకుంటూ ఉన్నాయ్. కేంద్రం దేశ వ్యాప్తంగా 80కోట్ల పైచిలుకు పేదలకు ఉచితంగా అందించే బియ్యాన్ని కూడా పేదలకు అందివ్వలేకుండ ఉన్నాయ్ యని అన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా పాత రేషన్ కార్డులలో పేదల పిల్లల పేర్లు నమోదు చేసి రేషన్ కార్డులు జారీ చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో భారతీయ జనతా రాష్ట్ర పార్టీ మేరకు ఎం.ఆర్.ఓ కార్యాలయాలను ముట్టడించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల చేత తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**ఇబ్రహీంపట్నం, జూలై 22(జనం సాక్షి) :** ఒబిసి మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు భాష హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎలక్షన్ కు ముందు కామారెడ్డి బహిరంగ సభలో చెప్పినట్టు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వెనుకబడిన కులాలకు సబ్సిడీ కింద లోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, నాగిని యాదయ్య,గొల్లపల్లి జంగయ్య గౌడ్,గోగీకార్ రమేష్, ముంత జంగయ్య, గొల్లపల్లి శ్రీధర్ గౌడ్, రాయికంట విజయకుమార్, సంతోష్ గుప్తా, పగడాల శ్రీశైలం, శాంతి కుమార్, శ్రీనాథ్, బన్నే శివ మోడీ,తదితరులు పాల్గొన్నారు


# విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే..

## అభినవకవి వాకిటి రామిరెడ్డి



**కుత్బుల్లాపూర్ జూలై 22 (జనంసాక్షి) :** విద్యార్థులకు మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని చేయూత ఫౌండేషన్ చైర్మన్,అభినవకవి వాకిటి రామిరెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీల,పదోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులకు చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమము నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన రెడ్డి ,ఉపాధ్యాయురాలు మాధవిని, ఉపాధ్యాయుడు కుమార స్వామి లను సన్మానించి శుభాకంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా వాకిటి రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాద్యాయ బదిలీలు అనేది సర్వసాధారణమని పనిచేసిన పాఠశాలలో విదార్థులతోపాటు, తోటి ఉపాధ్యాయులతో మంచిపేరు తెచ్చుకున్న ఉపాధ్యాయుల తీపిగుర్తులు స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. అనంతరం రంగారెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతి పొందిన అనురాధను,బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు అరుణను చెన్నారెడ్డినగర్ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీ పై వెళ్లిన మహేష్,పార్వతీ లకు మెమెంటోలు అందజేస్తూ ఘనంగా వీడ్కోలు తెలిపారు.ఈ కార్యక్రమములో గాంధీనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాద్యాయులు వేంకటరాములు, బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల అదినేత లయన్. వినోద్ జాదవ్, రంగారెడ్డినగర్ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు బగవంతా చారీ, ఉపాధ్యాయినిలు ఉమా మహేశ్వరీ, యోగలక్ష్మి, అనురాధ, రాఘవేందర్, మల్లికార్జున్ శాంతి, స్థానిక నాయకులు జి.సుధాకర్, జ్యోతి కరుణ పాల్గొన్నారు.

# టి20 ప్రపంచ కప్ క్విజ్ కాంటెస్ట్ విజేతగా గౌర్వార్ అంకిత్ రావ్



**దోమ జులై 22(జనం సాక్షి) :** గత కొన్ని రోజుల క్రిందట క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా స్టార్ స్పోర్ట్స్ వారు ఆన్ లైన్లో విద్యార్థులకు కాంటెస్ట్ నిర్వహించారు. దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న దోమ మండల కేంద్రానికి చెందిన గౌర్వార్ అంకిత్ రావ్ పాల్గొని కాంటెస్ట్ విజేతగా నిలిచి సుమారు ముప్పై వేయిల రూపాయల విలువ గల కేంట్ ఏఎల్ పిఎస్ యువి ఎయిర్ పూరీఫైయర్ ను సొంతం చేసుకున్నాడు.వారు దానిని సోమవారం అంకిత్ రావ్ కు అందజేసి అభినందనలు తెలియచేశారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయనందుకు నిరసన

**మోమిన్ పేట జూలై 22 (జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేయ డా న్ని నిరసిస్తూ సోమవారం మోమినిపేట మండల బిజెవై ఏంశాఖ తరపున తాసిల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్ బీజేవైఎం ఆర్.టి.ఐ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కే వెంకటేశం ఎస్టీ మోర్చా అధ్యక్షులు శివకుమార్ ఉపాధ్యక్షులు రమేష్ ఎస్టి మోర్చా ఉపాధ్యక్షులు బన్సీలాల్ చంద్రశేఖర్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.